YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY - OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony, Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com
6
Vol. 1 Issue. 3 February -2025 ISSN No. Applied

# ఆంధ్ర జాతిని జాగృతి చేసిన సురవరం

**షేక్.సమీర,** II బి.యస్.సి
డాక్టర్.లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ
డిగ్రీ కళాశాల, మైలవరం, ఎన్ టి ఆర్ జిల్లా.
సెల్:7207451465



**1.0. ఉపోద్ఘతం :**

తెలంగాణా రాజకీయ, సాంఘిక చైతన్యం అంటే వెంటనే గుర్తుకువచ్చే పేరు సురవరం ప్రతాపరెడ్డి. పత్రికా సంపాదకుడుగా, పరిశోధకుడిగా, పండితుడుగా, రచయితగా, ప్రేమికుడిగా, క్రియాశీల ఉద్యమకరుడిగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవి. అనన్యమైనవి.

**2.0. జననం-బాల్యం :**

సురవరం ప్రతాపరెడ్డి మహబుబునగరం జిల్లా బోరువెల్లి గ్రామమంలో 1896 మే 28న మాతమహుల ఇంట్లో జన్మించాడు. ప్రతాపరెడ్డి మొదట గురువు తండ్రి నారాయణరెడ్డియే. ప్రతాపరెడ్డి అక్షరాభ్యాసం తండ్రియే చేయించినారు. నారాయణరెడ్డి చిన్న తమ్ముడైన రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతో స్వగ్రామానికి సకుటుంబంగ ఇటికాలపాడుకు వచ్చారు. ఏడు సంవస్సరాలు ప్రతాపరెడ్డి అక్కడే ఉండి రమణయ్య దగ్గర ఇంగ్లీషు చదువుకున్నారు. కర్నూలులోని యం.బి.యం మిషనరీ ప్రాథమిక పాఠశాలలో నాల్గవ తరగతిలో చేరారు.

ఆ తర్వాత ప్రతాపరెడ్డి “కోల్స్ మెమోరియల్’’ అనే ఉన్నత పాటశాలలో ఆరవ తరగతి చదివారు. ప్రతాపరెడ్డిని ఉన్నత విద్యా చదివేలా సంస్కృత అధ్యాపకులు వెల్లాల శంకర శాస్త్రిగారు ఎంతో ప్రోత్సహించారు. 1920 లో ప్రతాపరెడ్డి బి.ఎ పట్టపొందారు. 1924 లో మద్రాసులోనే లా చదివి బి.యల్ పట్టాను అందుకున్నారు. 1916 లో ఇంటర్ చదువుతుండగానే ప్రతాపరెడ్డి వివాహం పద్మవతితో జరిగింది. పద్మవతిని ప్రతాపరెడ్డిలు పర్సపరం ఇష్టపడ్డారు. ప్రతాపరెడ్డి తన భార్యని “స్వీట్ హార్ట్” అని పిలిచేవారు. “ప్రణయిని” కవితా ఖండికలో ఆయన రచించిన నాలుగు పద్యాలు భార్యను ఉద్దేశించి రచించినవే.

**3.0. లఘు కృతులు –మద్యపానము :**

ప్రతాపరెడ్డి కొన్ని లఘు రచనలు చేసారు. ఆయన 'మద్యపానము' గురించి 60 పేజీల పుస్తకం వ్రాసారు. కేంద్ర సంఘం కోరికతో దాన్ని తర్వాత కొంత పెంచి రాసారు. ఆంధ్రజనోద్యమమంలో మద్యపాన వల్ల కలిగే ధన ప్రాణమన నష్టాలను గురించి సురవరం గద్యం పద్యం గేయాల రూపంలో రచన చేశారు. 'సంఘోద్ధరణ " సురవరం మరో లఘు వ్యాస గ్రంధం. ఇందులో సంస్కరణాభిలాషి అయిన ఆయన కొన్ని అస్పృస్యత వ్యాసాలతో పాటు, ఇంగ్లీషు విద్య అవసరం, ఖద్దరు ధారణంసత్యాగ్రహోధ్యమం అవసరం పత్తిపంట సాగు మొదలైన విషయాలను గురించి ఆయన విద్యార్ధిగా ఉన్నప్పుడు రాసిన వ్యాసాల సంకలనం ఈ లఘు గ్రంథం.

**4.0 గ్రామ జనదర్పణం:**

"గ్రామ జన దర్పణము" అనే లఘు గ్రంథంలో సురవరం గ్రామీణ ప్రజలకు ఆరోగ్య నీతులు బోధించారు. పరిశుభ్రత, వ్యక్తి పరిశుభ్రత, గ్రామ పరిశుభ్రత, మత్తు పరిశుభ్రత, ఆరోగ్యం, వ్యాధులు గురించి సురవరం రాసారు.ఆ రోజుల్లో ఈ పుస్తకం బహుళ ప్రచారం పొందింది. ముద్రింపబడిన నెల లోపే ప్రతులన్నీ అమ్ముడుపోయాయని సురవరం తెలిపారు.

**5.0. గ్రంథాలయోధ్యమం :**

'గ్రంథలయోధ్యమం' అనే లఘు గ్రంథం ప్రపంచ వ్యాప్తంగా గ్రంథాలయోధ్యమాన్ని గురించి వ్రాసారు. నిజాం రాష్ట్రములో గ్రంథాలయాలను, నెలకొల్పవలసిన అవసరాన్ని గురించి చెప్పారు. గ్రంథాలయాల వల్ల కలిగే లాభాలను గురించి వివరించారు. మాతృబాషను, మాతృభూమినీ ప్రేమించనివారు ద్విపద పశుని అంటారు. సురవరం దీనిలో ఆచార్య ప్రఫుల్ల చంద్రరాయ్, గిబ్బన్ మొదలైన సుప్రసిద్ధుల అభిప్రాయాలను పేర్కొన్నారు.నిజామాబాదులో ప్రతాపరుద్ర గ్రంధాలయ వార్షికోత్సవంలో చేసిన ఉపన్యాస సారంశాన్ని అనుబంధంగా చేర్చారు. మంతేన ప్రచారిణి గ్రంథాలయ వార్షికోత్సవంలో చేసిన ఉపన్యాసం ఈ లఘు గ్రంథం లో చేర్చారు.

**6.0. నిజాం రాష్ట్ర – పరిపాలనము :**

'నిజాం రాష్ట్ర –పరిపాలనము' అనే లఘు గ్రంధంలో దాదాపు వంద పుటలు ఉన్నాయి. పుస్తకం నిజాం పాలనలో ప్రతి పౌరుడు తెలుసుకోవాల్సిన పౌర ధర్మాలను గురించి సురవరం చెప్పారు.ఈ చిన్న పొత్తాన్ని చదివి చాలా మంది యువకులు ప్రజాసేవకు పూనుకున్నారంటే ఈ పుస్తకం గొప్పతనం తెలుస్తుంది.

**7.0. కాపులెవారు :**

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH) QUARTERLY MULTIDISCIPLINARY
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, s/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh, Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com
Vol. 1 Issue. 3 February -2025 ISSN No. Applied

"కాపులేవరు" అనే చిన్న గ్రంథంలో కాపు పదాన్ని నిర్వచించారు. మెతుకు సంస్థానాధీశులు రాజా సదాశివారెడ్డి గారు వ్రాసిన విషయాన్నీ కొనసాగిస్తూ కాపు అన్న పదం "కంపిల్య"నుంచి వచ్చిందని సురవరం అంటారు. ఆయన చారిత్రక పరిశోదనకు నిదర్శనం ఈ చిన్న గ్రంథం. "జాగీర్లు" ఉమ్మెత్తల కేశవరావుతో కలిసి సురవరం ఈ పుస్తకాన్ని కూర్చారు. సురవరం చారిత్రక పరిశోధకుడు కాబట్టి సమాజం గూర్చి చక్కగా రాసారు.దీన్ని అణాగ్రంథమాలవారు ప్రచురించారు.

**8.0. ఆంధ్రుల సాంఘిక చరిత్ర :**

సాహిత్యలోకంలో ప్రతాప రెడ్డికి ఎక్కువ పేరును సంపాదించి పెట్టింది "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" 1952 లో మొట్టమొదట కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం తెలుగులో ఈ పుస్తకానికే ప్రకటించబడింది.ఆ పురస్కారాన్ని అందుకునే నాటికి ఆయన జీవించి లేకపోవడం వల్ల వారి సతీమని పద్మవతమ్మ గారు అందుకున్నారు. ప్రతాపరెడ్డి 1929 లో మే నెలలో తెనాలి రామకృష్ణ కాలంనాటికి సాంఘిక జీవనం గురించి ఒక వ్యాసం వ్రాసారు. అదీ "సుజాత" పత్రికలో ప్రచురించారు. ఈ సిద్ధంతాన్ని విశ్వసించినారు 1966లో చనిపోయిన డి.డి కోశాంబి ఋగ్వేదం,మహాభారతం,రామాయణం మొదలైన గ్రంథాలూ నాణాలు, పురాతత్వ శాస్త అంశాల ఆధారంగా భారతదేశపు సామాన్య జనుల, సామాజిక జనుల,సామాజిక పరివర్తనమం, సాంఘిక పరిస్థితులను చరిత్రగా రాశారు.

తూర్పు చాళుక్యుల నుంచి మొదలకుని కీ.శ 1885 వరకు అంటే భారత మహాసభ స్థాపన వరకు దాదాపు 1907 వరకు 1857 తర్వాత ఆంగ్లేయుల రాజ్యం స్థిరపడిన తరవాత ఆధునిక తంతి రైల్వే,దిన పత్రికలు మొదలైనయి వచ్చేంత వరకు వికాసాన్ని వివరించారు, చరిత్ర గతిని వర్ణించి చెప్పారు.1949 లో గ్రంథం మొదట ముద్రింపబడింది. ఇది ఒక బృహత్ ప్రయత్నం.క్రీ .శ 1050 నుంచి 1907 వరకు గల కాలంలోని ప్రజల చరిత్రను ఈ గ్రంథం చెప్తున్నది. 1949 లో ఆంధ్రుల సాంఘిక చరిత్ర మొదట ముద్రణ వచ్చింది తర్వాత ములిముద్రణలు అనేకం వచ్చాయి.

ఈ పుస్తకాన్ని ఆ నాటి ప్రతికలన్నీ ప్రస్తుతించారు.ఆంధ్రప్రభ ప్రత్రికా సంపాదకుడు.ఈ పుస్తకం మీద సంపాదకీయం రాసారు.సరళమైన శైలిలో చక్కని వాక్య రచన గల ఈ పుస్తకాన్ని పాఠకులను ఆసక్తితో చదివింది. ప్రసిద్ధ పండితుడు వేటురి ప్రభాకర శాస్రిగారు సురవరం వారికి ఉత్తరము రాసి తమ అభిప్రాయాన్ని తెలిపారు-"మీ గ్రంథం చాల ముచ్చట గోలిపినది.మీరే గ్రంథము రాయుటకు ఏల్ల సమర్ధులు.1929లో మొట్టమొదట వ్యాస రచనతో ఆరంభమైన ఈ ఆంధ్రుల సాంఘిక చరిత్ర 1949 లో

ముద్రింపబడింది.అంటే ప్రతాపరెడ్డి గారు నిరంతరం ఇరవైయేండ్లకు పైగా చేసిన అధ్యాయనం, రచనాకృషికి, ప్రతిభా పాటవానికి నిదర్శనం ఈ అపూర్వ గ్రంథం. మళ్ళీ ఇటువంటి గ్రంథం రాలేదు.

**9 .0ముగింపు :**

స్త్రీ జనాభ్యుదయానికి ప్రతాపరెడ్డి గారు ఎంతో కృషి చేసారు.తెలంగాణలో విద్యాధికులు లేరు. దీనికోసం ఆయన పాఠశాలలు స్థాపించబడాలని యోచించారు. ఎన్నో పాటశాలలో బాలురకు బాలికలకు స్థాపించటంతో సహాయం చేశారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని తెలుగువారి బాష, సాహిత్యంలో, సంస్కృతి, పౌరజీవనం తదితర అంశాలపై లఘుగ్రంథాలను గొప్ప వారిచే రచిపంపజేసి ప్రచురింప చేసే గురుతర బాధ్యత పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం,తెలుగు అకాడమి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ నిర్వర్తిస్తున్నా . తెలుగు ప్రజలు కలకాలం ఉపయోగించుకునే విధంగా ఈ పుస్తకాన్ని ప్రచురణ జరుగుతుంది.వీటిని పాఠకులు, తెలుగు భాషాభిమానులు, పండితులు ఆదరిస్తారని విశ్వసిస్తున్నాను.

**10.0. ఆధార గ్రంథాలు :**

1. తెలుగు పొడుపుకథలు -ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి - తెలుగు అకాడమీ -2012-హైదరాబాదు.

2. మేము సైతం-కతాసకల్పనం -2019 - విజయవాడ.

3. శ్రీ దేవరకొండ బాలగంగాధర్ తిలక్ -కవిత్వం - కథాసాహిత్యం-డా.పై.కామేశ్వరి-తెలుగు అకాడమీ-2012.

4. తెలుగు వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి - ఆచార్య ముదిగంటి సుజాతారెడ్డి-2012- హైదరాబాదు.

5. మహాభారతం మహా దేతర పాత్రం - డా.పిలతి వాణి-తెలుగు అకాడమీ -2012-హైదరాబాదు.